www.jananinadam.com RNI NO:TGTEL/25/A0870 Follow:

# జననినాదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

శుక్రవారం 12-06- 2026 | సంపుటి: 2 సంచిక: 49 | ఆసిఫాబాద్ Asifabad | హైదరాబాద్ Hyderabad | ఎడిటర్ : జాధవ్ రోహిదాష్ Editor: JADAV ROHIDAS | పేజీలు : 04 | వెల: రూ.2.00

Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను,

సంప్రదించాల్సి నెంబర్

9550100197,9490111460



## రేవంత్ అనుచరుడే వెన్నుపోటు పొడిచాడు

### మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్11:** రేవంత్ రెడ్డికి దగ్గర వ్యక్తికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వనందుకే మీనాక్షి నటరాజన్ కేసు విషయాన్ని బయటకు లీక్ చేశారని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురి కావడానికి తెలంగాణ కాంగ్రెస్ నాయకులే అని మధ్యప్రదేశ్ మంత్రి అంటున్నాడు. రేవంత్ రెడ్డికి దగ్గరగా ఉండే వ్యక్తే మీనాక్షి నటరాజన్కు వెన్నుపోటు పొడిచారని మాకు సమాచారం వచ్చింది. అతనికి వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలని రేవంత్ రెడ్డి మీనాక్షి నటరాజన్కు అడిగితే, ఆమె ఒప్పుకోలేదని వెన్నుపోటు పొడిచారని సమాచారం ఉందని అన్నారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్కి వెన్నుపోటు పొడిస్తే, సామాన్యుల పరిస్థితి ఏంటి. దీనిపై రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని అయన అన్నారు.



## దేశాభివృద్ధికి విద్య, వైద్యం మే

# బలమైన పునాది...

- దేశ ప్రజల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి
- నీతి అయోగ్ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి

...మిగతా 2 లో...

**న్యూఢిల్లీ 11:** దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంజన్లుగా ఉన్న ఢిల్లీ, ముంబై, కోల్కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలో 'ఎం–6 టాస్క్ఫోర్స్' ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను నీతి ఆయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

ఈ 6 మహానగరాల అభివృద్ధి కోసం రూ. 6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేటాయించాలని సూచించారు. ఈ నగరాల్లో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కోసం ఒక్కో నగరానికి రూ. 1 లక్ష కోట్ల చొప్పున అందించాలని కోరారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలని కోరుతూ సమావేశంలో పలు ప్రతిపాదనలు చేశారు.

రాష్ట్రపతి భవన్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించడంపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కుల గణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను సమావేశంలో వివరించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో 2వ దశ విస్తరణ, మూసీ నది పునరుజ్జీవనం, భారత్



## ఎస్ఎల్బీసీ కాలువ పనులను పరిశీలించినమంత్రి కొమటిరెడ్డి

**నల్గోండ11:** నల్లగొండ మండలం గుండ్లపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఎస్ఎల్బీసీ (Sÿ'n) కాలువ లైనింగ్ పనులను ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిని మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా పనులను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కాలువ ఆధునీకరణ ద్వారా సాగునీటి పంపిణీ మరింత సమర్థవంతంగా జరిగి, మన రైతు సోదరులకు అధిక ప్రయోజనం చేకూరుతుంది. వ్యవసాయ రంగాభివృద్ధి, నీటి వనరుల సమర్థ వినియోగమే ధ్యేయంగా మా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టు పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

- మీనాక్షినటరాజన్ పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

2వ పేజీలో...

**న్యూఢిల్లీ, జూన్ 11:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయా ంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బంది కర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈరోజు (గురువారం) ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి



# నెలాఖరులో కరీంనగర్ నూతన కలెక్టరేట్

### సీఎం చేతుల మీదుగా ప్రారంభం

### మంత్రి పొన్నం ప్రభాకర్

...మిగతా 2 లో...

**కరీంనగర్ 11:** కరీంనగర్ జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన కలెక్టరేట్ భవనాన్ని ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శాతవాహన విశ్వవిద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్మితమైన నూతన కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ జిల్లా అభివృద్ధికి పరిపాలనా కేంద్ర బిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.గతంలో ప్రారంభమైన కలెక్టరేట్ నిర్మాణ పనులు వివిధ కారణాలతో పూర్తికాక నిలిచిపోయాయని, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రత్యేక చొరవ తీసుకుని మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తిచేయించారని మంత్రి తెలిపారు. ప్రభుత్వం సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వసతులు, పౌరులకు



## ఇగ్నైట్ పేరుతో క్యూనెట్ కొత్త అవతారం

## 5వేల కోట్ల భారీ కుట్ర భగ్నం చేశాం: సిపి సజ్జనార్

**హైదరాబాద్,జూన్ 11:** గతంలో నిషేధానికి గురైన క్యూనెట్ సంస్థ సరికొత్తగా ఇగ్నైట్ పేరుతో అవ తారమెత్తిందని సీపీ సజ్జనర్ తెలిపారు. ఆ సంస్థ చేయాలనుకున్న దాదాపు రూ.5వేల కోట్ల భారీ మోసం కుట్రను భగ్నం చేసినట్లు ఆయన వెల్లడించారు.గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ అంతర్జాతీయ నెట్వర్క్ గత 25 ఏళ్లుగా 'గోల్డ్ క్వెస్ట్', 'క్వెస్ట్ నెట్' 'క్యూనెట్'.. ప్రస్తుతం 'ఇగ్నైట్'గా పేరు మార్చుకుని అమాయకులను దోచుకుందని సీపీ వివరించారు. దేశంలో లక్షల్లో బాధితులున్నారని తెలిపారు. ఇలాంటి మోసాలపై ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. మామిడిపండ్లు తిని అక్కాచెల్లెళ్లు చనిపోయిన ఘటనపై సీసీ సజ్జనర్ స్పందించారు. బాలికల అంతర్గత అవయువాల నమూనాలు భద్రపరచాలని ఆదేశించామని.. వైద్య నిపుణుల అభిప్రాయాలు తీసు కుంటున్నామని చెప్పారు. బాలికల మరణాలకు కారణాలు కనుగొంటామన్నారు. నారా యణగూడ పీఎస్ పరిధి విఠల్వాడిలో ఇద్దరు బాలికలు మృతిచెందిన విషయం తెలిసిందే.



2వ పేజీలో...

## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

### దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా

### విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు

**సిద్ధిపేట,జూన్ 11:**సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచంద్రరావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్పల్లి మండలం మాత్పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచంద్రరావు పాల్గొని మాట్లాడారు.కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పక్రియ కొనసాగు తోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను




## రైతన్నలారా ఇకనైనా మారండి

- రసాయన ఎరువులను వాడకండి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

2వ పేజీలో...

**జమ్మికుంట 11:** జమ్మికుంట కేవీకేలో ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళనం కార్యక్రమానికి హాజరైన కేంద్ర మంత్రి.రసాయన ఎరువుల ద్వారా పండిస్తున్న పంటలను కొని తినడమంటే పైసలిచ్చి రోగాలను కొని తెచ్చుకోవడమేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా రైతులంతా రసాయన ఎరువుల వాడకాన్ని విడనాడి ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చే పంటకు మద్దతు ధర రాదనే బాధ అక్కర్లేదన్నారు. సేంద్రీయ వ్యవసాయం చేసిన రైతులు కోటీశ్వరులు అయ్యే అవకాశముందన్నారు. కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవు మళ్లించడమే ప్రధాని నరేంద్రమోదీ ధ్యేయమన్నారు. మోదీ 4400 రోజుల పాలన పూర్తి నేపథ్యంలో ఆయన స్ఫూర్తితో రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని క్రుషి విజా&ఘన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై రైతుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శత్రు నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, కేవీకే వ్యవస్థాపక సభ్యులు విజయపాల్ రెడ్డి, సీనియర్ సైంటిస్టు వెంకటేశ్వర్ రావు, కిసాన్ మోర్చా నాయకులు మహిపాల్ రెడ్డి, క్రిష్ణారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాల్స్ ను,ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. భూమి పూజ చేశారు. మొక్క నాటారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల



## ఉద్యమకారుల భూపోరాటం పోస్టర్ ఆవిష్కరణ

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్11:** బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో ఉద్యమకారుల భూపోరాటం పోస్టర్ ను తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అవిష్కరించారు.కవిత మాట్లాడుతూ జులై 2న ఉప్పల్ భగాయత్ భూములు స్వాధీనం చేసుకుంటాం. ఉద్యమకారుల భూపోరాటానికి అన్ని వర్గాల ప్రజలు తరలిరావాలి. జులై 2న ఉప్పల్ భగాయత్ లో భూపోరాటం చేసి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుంటామని అన్నారు.ఉద్యమకారులకు 250 గజాల భూమి ఇచ్చే విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తోంది. వెంటనే ఉద్యమకారులను గుర్తించి వారికి ఇస్తామన్న భూమి ఇవ్వాల్సిందే. మరో మారు కొంతమంది వ్యక్తులు, శక్తులు తెలంగాణవాదం మీద దాడి చేస్తూ తెలంగాణ స్ఫూర్తిని దెబ్బ తీసే కుట్ర చేస్తున్నారు. అందుకే వాళ్ల కుట్రలను తిప్పికొట్టేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయటం మనందరి చారిత్రక కర్తవ్యం. ఉద్యమకారులకు మంచి జరగాలని భావించే వాళ్లంతా పెద్ద ఎత్తున తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నా. ముఖ్యంగా యువత, మహిళలు ఈ కార్యక్రమంలో భారీగా పాల్గొనాలి. మీ భవిష్యత్ కోసం ఉద్యమకారులు వాళ్ల జీవితాలనే త్యాగం చేశారు. కనుక వారికి మంచి చేసే కార్యక్రమంలో మనమంతా పాల్గొనాలని అన్నారు.

## సీఎంవో ఆధ్వర్యంలో 'ఎం-6టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలి

మొదటిపేజీ తరువాయి...

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు మద్దతు, హైదరాబాద్లో ఐఐఎం ఏర్పాటు వంటి అంశాల్లో సహకారం అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని సాధించాలన్నా, దేశంలోని ప్రతి విద్యార్థికి, పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఉద్ఘాటించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధి అని, ప్రజలను ఆర్థిక శక్తులుగా, దేశ నిర్మాతలుగా తీర్చిదిద్దడంలో విద్య, ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారుప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య అందించడం ద్వారా మాత్రమే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని చెప్పారు. "గడచిన 75 ఏండ్లలో ఉచిత విద్య అందించేందుకు అందరూ ప్రయత్నించారు. కానీ నాణ్యమైన విద్యను అందించడం ఒక సవాలుగా మారింది. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టింది" అని పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, పాఠశాల బస్సులు, క్రీడా సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్లో చదివే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి అయినా, అధికారులైనా తెలంగాణలోని యంగ్ ఇండియా స్కూల్స్ సందర్శిస్తే సంతోషిస్తామని చెప్పారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో యువతకు కొత్త నైపుణ్యాలు అవసరం. తయారీ రంగం, సేవారంగాల్లో భారీ ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్వే, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు భాగస్వామ్యం కుదుర్చుకున్నాం. టాటా సంస్థ రూ.2,100 కోట్ల పెట్టుబడి పెడుతుందని అన్నారు. ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, ఐఎస్బీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉన్నాయని గుర్తుచేస్తూ, హైదరాబాద్కు ఐఐఎం కూడా రావాల్సిన అవసరం ఉందని దాని ఆవశ్యకతను వివరించారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తెలంగాణకు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఈ దిశగా యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబాద్లో ఆఫ్షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పారు. దేశ ప్రజల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెడితే ప్రపంచంలోనే అత్యుత్తమ దేశంగా భారత్ అవతరిస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## అడగుంటున్న భూగర్భ జలాలు..




### నగరంలో 3 శాతం మాత్రమే నీరు

**హైదరాబాద్, జూన్ 11** హైదరాబాద్ మహానగరం శరవేగంగా విస్తరిస్తున్న వేళ నగరవాసులను ఓ పెను ముప్పు ముంచెత్తబోతోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో భూగర్భ జలాలు ప్రమాదకర స్థాయిలో అడుగంటుతున్నాయని కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డైనమిక్ గ్రౌండ్ వాటర్ రిసోర్స్ అసెస్మెంట్ రిపోర్ట్ 2025 స్పష్టం చేసింది. దాదాపు 2 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి, తెలంగాణ రాష్ట్ర జనాభాలో దాదాపు మూడో వంతు మందికి ఆశ్రయమిస్తున్న హైదరాబాద్ నగరంలో రాష్ట్ర మొత్తం భూగర్భ జల వనరుల్లో కేవలం 3 శాతం మాత్రమే లభ్యత ఉండటం గమనార్హం. జనాభా సాంద్రతకు, నీటి లభ్యతకు మధ్య ఉన్న ఈ తేడా నగర జీవనాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. కేంద్ర నివేదిక ప్రకారం.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి సగటున 19.8 లక్షల హెక్టార్ మీటర్ల మేర భూగర్భ జల వనరులు ఉన్నాయి. అయితే.. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల పరిధిలోకి వచ్చే గ్రేటర్ హైదరాబాద్ రీజియన్‌కు మాత్రం కేవలం 66 వేల హెక్టార్ మీటర్ల నీరు మాత్రమే అందుబాటులో ఉంది. రాష్ట్రంలోని 33 జిల్లాల సగటును పరిశీలిస్తే.. ప్రతి జిల్లాకు దాదాపు 63 వేల హెక్టార్ మీటర్ల భూగర్భ జలాలు లభిస్తున్నాయి. జనాభా పరంగా ఎంతో చిన్నవైన ఆసిఫాబాద్, సిద్దిపేట, నాగర్‌కర్నూల్ వంటి జిల్లాలు కూడా గ్రేటర్ హైదరాబాద్ మొత్తం వనరులతో సమానమైన భూగర్భ జల సంపదను కలిగి ఉండటం, రాష్ట్రంలోని ప్రాంతాల మధ్య ఉన్న తీవ్ర వ్యత్యాసాన్ని బహిర్గతం చేస్తోంది. ఆందోళనకరమైన అంశం ఏంటంటే.. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏడాదికి లభించే భూగర్భ జలం కేవలం 6,100 హెక్టార్ మీటర్లు మాత్రమే కాగా.. 40 లక్షలకు పైగా ఉన్న నగర జనాభా తమ గృహ, వాణిజ్య అవసరాల కోసం 2025 సంవత్సరంలోనే అందులోని దాదాపు 99 శాతం నీటిని పూర్తిగా తోడేశారు. దీనివల్ల భూగర్భ జలాలు సహజసిద్ధంగా రీఛార్జ్ అవ్వడానికి అసలు అవకాశమే లేకుండా పోయింది. ఇదే విధమైన ధోరణి పక్కనే ఉన్న మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోనూ కనిపిస్తోంది. అక్కడ లభ్యమయ్యే 9700 హెక్టార్ మీటర్ల జలాల్లో ఇప్పటికే 7700 హెక్టార్ మీటర్ల నీటిని తోడేయడంతో ఆ ప్రాంతం కూడా ఎడారిగా మారే ప్రమాదం పొంచి ఉంది. మహానగరం కాంక్రీట్ జంగిల్ పెరిగిపోవడం, వర్షపు నీటి సంరక్షణ మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఈ దుస్థితికి ప్రధాన కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కేవలం 15 శాతం విస్తీర్ణంలో మాత్రమే పనితీరు బాగున్న రైన్ వాటర్ హార్వెస్టింగ్, భూగర్భ జల రీఛార్జ్ వ్యవస్థలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. నగరంలో అత్యధిక శాతం భూమి కాంక్రీట్, రోడ్లతో నిండిపోవడం వల్ల వర్షం పడినా నీరు భూమిలోకి ఇంకే మార్గం లేకుండా పోయిందని చెబుతున్నారు. దీనికి తోడు హైదరాబాద్‌లోని రాతి భూగర్భ పొరలు, తగ్గిపోతున్న ఖాళీ స్థలాలు సహజ రీఛార్జ్ ప్రక్రియను పూర్తిగా దెబ్బతీశాయని జేఎన్‌టీయూహెచ్ వాటర్ రిసోర్సెస్ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ బి. వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నగరవాసులు, ప్రభుత్వం అప్రమత్తమై ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టకపోతే భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి తప్పదని ఆయన హెచ్చరించారు.

## నెలాఖరులో కరీంనగర్‌నూతన కలెక్టరేట్

మొదటిపేజీ తరువాయి...



అనుకూలమైన సేవా వ్యవస్థతో కూడిన కలెక్టరేట్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడంతో పాటు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారని వెల్లడించారు. కలెక్టరేట్ ప్రారంభం అనంతరం జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఒకే ప్రాంగణంలోకి తీసుకువచ్చి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. సుడా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రాంగణంలో విస్తృత స్థాయిలో గ్రీనరీ, ల్యాండ్‌స్కేపింగ్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. పర్యావరణ హిత వాతావరణం, విశాలమైన కార్యాలయాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సేవా వ్యవస్థతో ఈ కలెక్టరేట్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వ కార్యాలయ సముదాయంగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయడంలో నూతన కలెక్టరేట్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్‌ను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాను పరిశ్రమలు, పర్యాటకం, విద్య, వైద్య రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సహచర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కరీంనగర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, లా కాలేజీ, ఫార్మసీ కాలేజీ ఏర్పాటు ద్వారా ఉన్నత విద్యా అవకాశాలు విస్తరించాయని చెప్పారు. గతంలో నిలిచిపోయిన విద్యా అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపునిస్తూ మరిన్ని కోర్సులు, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలో కరీంనగర్‌ను హెల్త్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మెడికల్ కాలేజీని టీచింగ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసినట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలోని హెలిప్యాడ్‌ను కూడా త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. మానేరు రివర్‌ఫ్రంట్ రెండో దశ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, డంప్‌యార్డు తరలింపునకు కేంద్ర ప్రభుత్వ సహకారం కోరినట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్నీ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆర్టీఏ సభ్యుడు పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సన్న, ఆర్డీవో షర్మిల, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రుస దొంగతనాల కేసులు ఛేదించిన తాడేపల్లిగూడెం పోలీసులు

### ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్
### రూ.3.25 లక్షల విలువైన బంగారం, వెండి వస్తువుల స్వాధీనం



**తాడేపల్లిగూడెం 11:** పట్టణంలో ఇటీవల వరుసగా చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్, గృహ దొంగతనాల కేసులను పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 3.25 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం : ఒంటరిగా వెళ్తున్న వృద్ధ మహిళల మెడలోని మంగళసూత్రాలను తెంచుకోవడం, తాళం వేసి ఉన్న ఇళ్లలోకి చొరబడి దొంగతనాలకు పాల్పడటం వంటి ఘటనల్లో పాల్గొన్న పులపాకుల తులసి (28), కామాక్షి దుర్గాప్రసాద్ (28)లను గురువారం ఉదయం తాడేపల్లిగూడెం శివాలయం బ్రిడ్జి వద్ద అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి 20 గ్రాముల బంగారు మంగళసూత్రం, వివిధ కేసులకు సంబంధించిన 425 గ్రాములకు పైగా వెండి వస్తువులు, ఒక గ్రాము బంగారు చెవిపోగులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## రైతన్నలారా ఇకనైనా మారండి

మొదటిపేజీ తరువాయి...




అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించేందరుకు క్రుషి విజా&ఝున కేంద్రం చేస్తున్న క్రుషిపై ఆరా తీశారు. అనంతరం బండి సంజయ్ ప్రసంగించారు. ముఖ్యాంశాలు:గోమాత, భూమాత, భరతమాత నినాదంతో మూడేళ్లపాటు 6 వేల 18 మంది రైతులతో 19 గ్రామాల్లో 10 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తూ, రాబోయే రోజుల్లో 50 వేల ఎకరాల్లో సాగు లక్ష్యంగా ముందుకు సాగుతున్న జమ్మికుంట క్రుషి విజా&ఝున కేంద్రం నిర్వాహకులను,సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఈ దేశంలో కోటి మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లిస్తానని ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు స్ఫూర్తితో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రాబోయే రెండేళ్లలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లిస్తా. జమ్మికుంట కేవీకే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా.రసాయన ఎరువులతో వ్యవసాయం చేస్తూ అధిక పంట పండిస్తూ,రోగాలు కొని తెచ్చుకుంటున్నాం. ఉజ్బెకిస్తాన్ వంటి దేశం రసాయనాలు వాడటంవల్ల సర్వనాశనమైంది. దేశానికి అన్నపూర్ణగా విలసిల్లిన పంజాబ్ లో రసాయన ఎరువుల వాడకం ఎక్కువ కావడంవల్ల క్యాన్సర్ రోగులు ఎక్కువయ్యారు. క్యాన్సర్ రోగుల కోసం ప్రత్యేక ట్రైన్ వెళుతున్న దృశ్యాలు అత్యంత బాధాకరం.

## వివో బిల్డింగ్స్ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి..

**ఉపాధి కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలి..**
**నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీంపై గ్రామ గ్రామాన అవగాహన కల్పించండి..**
**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్, జూన్ 11:** జిల్లాలో వివో బిల్డింగుల నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు పెద్ద ఎత్తున పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఉపాధి హామీ పనులు, వివో బిల్డింగుల నిర్మాణం, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం అమలు, కిశోర బాలికల సంఘాల ఏర్పాటు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల స్థాపన తదితర అంశాలపై ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వివో బిల్డింగుల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. నిర్మాణ పనులు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంకుల స్థాపనకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని, మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద మరిన్ని పనులను గుర్తించి గ్రామీణ కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, పూర్తయిన ఇళ్లకు వెంటనే ప్రొసీడింగ్స్ అందించాలని, కొత్తగా మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం గురించి గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన కుటుంబాలు పథకం ప్రయోజనాలు పొందేలా చూడాలని తెలిపారు. సమీక్షకు వచ్చిన అన్ని అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన కలెక్టర్, లక్ష్యాల సాధనకు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఇన్‌చార్జి జెడ్పీ సీఈవో పవన్ కుమార్, డీఆర్డీఓ గీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు: మంత్రి పొంగులేటి


### ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్, జూన్ 11:** రాష్ట్రంలోని అన్ని ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలను నిర్మించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ఈరోజు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తొలి దశలో భాగంగా 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఒకే నమూనాలో కొత్త భవనాలను నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అద్దె ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న కార్యాలయాల సమస్యకు దీని ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు తుది డిజైన్లను ఖరారు చేస్తామని తెలిపారు. భవన నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, ఓఆర్ఆర్ పరిధిలోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి ఆధునిక సమీకృత భవనాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడలలో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేసిందని విమర్శించిన మంత్రి, తాము కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను భర్తీ చేసి పరిపాలనను బలోపేతం చేశామని వివరించారు. అలాగే, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం


మొదటిపేజీ తరువాయి...



మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

## మోడీ పాలనలో సామాన్యులబతుకు దుర్భరం

మొదటిపేజీ తరువాయి...




నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు, తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అని కూడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

జననినాదం
శుక్రవారం 12 జూన్ 2026

# దివ్యాంగుల జీవితాల్లో 'ఖాకీ' వెలుగులు

## ముగ్గురు సోదరీమణులకు వైరా పోలీసుల ఆసరా

ఆర్థిక భరోసా కల్పించిన ఎస్ఐ పుష్పాల రామారావు
ఉపాధి నిమిత్తం పిండి మిల్లు అందజేత



**జననినాదం, వైరా11:** చట్టాన్ని రక్షించడమే కాదు.. కష్టాల్లో ఉన్న వారిని కంటికి రెప్పలా కాపాడటంలోనూ తాము ముందుంటామని వైరా పోలీసులు నిరూపించారు. ఆపదలో ఉన్న ముగ్గురు దివ్యాంగుల సోదరీమణుల జీవితాల్లో 'ఖాకీ' ఆపన్నహస్తం వెలుగులు నింపింది. తల్లిదండ్రులు లేక, ఉన్న ఉపాధి కోల్పోయి దీనస్థితిలో ఉన్న ఆ సోదరీమణుల కష్టాలపై పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన వైరా పోలీసులు మానవత్వం చాటుకున్నారు. వారికి శాశ్వత జీవనోపాధి కల్పించి అండగా నిలిచారు.వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన మోదుగు జయలక్ష్మి(47) పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడుతున్నారు. ఆమె చెల్లెళ్ళు పార్వతి(40), యేసుమణి(36) ఇద్దరూ మానసిక దివ్యాంగులు. తల్లిదండ్రులు చనిపోవడంతో ఈ ఇద్దరు చెల్లెళ్ల ఆలనాపాలనా జయలక్ష్మినే చూసుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్నపెన్షన్ వైద్య ఖర్చులకే సరిపోతుండటంతో జయలక్ష్మి టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేవారు. అయితే ఇటీవల కాలంలో శారీరక ఇబ్బందుల వల్ల టైలరింగ్ చేయడం కూడా కష్టంగా మారింది. తమ దయనీయ స్థితిని వివరించి, ఎవరైనా దాతలు ఉపాధి కల్పించాలని ఇటీవల పత్రికల ద్వారా వారు వేడుకున్నారు. ఈ విషయం వైరా పట్టణ ఎస్సై పుష్పాల రామారావు దృష్టికి వచ్చింది. ఆ కుటుంబ పరిస్థితిని చూసి చలించిన ఆయన.. వారిని ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. తన మిత్రుడు, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన కెనడా ఎన్ఆర్ఐ నెమలిపూరి సీతారామారావు ఆర్థిక సహకారంతో ఆ కుటుంబానికి ఒక పిండి మిల్లు (ఫ్లోర్ మిల్లు)ను కొనుగోలు చేసి అందించారు. ?ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ పాలడుగు గ్రామంలో పిండి మిల్లు లేకపోవడంతో, జయలక్ష్మి తన ఇంటి వద్దే ఉంటూ జీవనోపాధి పొందేందుకు వీలుగా ఆమె అభీష్టం మేరకే దీనిని అందజేసినట్లు తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. తమకు ఉపాధి కల్పించి అండగా నిలిచిన ఎస్సై పుష్పాల రామారావు, ఎన్ఆర్ఐ సీతారామారావులకు మోదుగు జయలక్ష్మి, ఆమె సోదరీమణులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న దివ్యాంగుల కుటుంబానికి ఉపాధి కల్పించిన పోలీసుల చొరవపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# బాధితులకు భరోసా

## అడేసర, పునగూడ, ఓడేర కాలనీల్లో పర్యటించిన మార్కెట్ కమిటీ చైర్మన్





**జననినాదం,జైనూర్ 11:** మండలంలోని అడేసర గ్రామపంచాయతీ పరిధిలోని అడేసర, పునగూడ, ఓడేర కాలనీ గ్రామాల్లో గాలిదుమారం కారణంగా నష్టపోయిన కుటుంబాలను జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌రావు పరామర్శించారు. గురువారం గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాల పరిస్థితిని పరిశీలించారు. గాలివాన తీవ్రతకు పలు ఇళ్లు ధ్వంసమవడం, కొన్నింటి పైకప్పులు ఎగిరిపోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం తరపున అందాల్సిన సహాయంపై అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గాలిదుమారం వల్ల జరిగిన నష్టం చిన్నది కాదని పేర్కొంటూ, సంబంధిత మండల అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు. అలాగే అర్హులైన బాధిత కుటుంబాలకు సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రయత్నిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంద్రా కౌసల్య, మాజీ వైస్ ఎంపీపీ చిర్లీ లక్ష్మణ్, మండల నాయకులు షేక్ రసీద్, జనవార్ పవన్‌కుమార్, షేక్ హైదర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 11:** ఆహార భద్రత విషయంలో ప్రతి ఒక్కరు నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రత శాఖ అధికారి వాసురాం, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహార భద్రత ప్రమాణాలను అందరూ పాటించాలని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను ఆహార భద్రతా శాఖ అధికారులు పరీక్షించాలని తెలిపారు. ఆహార సంబంధిత వివిధ వ్యాపార సంస్థలలో కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు తమ కేంద్రంలో పిల్లలకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ టీచర్లకు ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ నమోదు ధ్రువపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పారదర్శకంగా చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 11:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన బూత్ స్థాయి ఏజెంట్ల శిక్షణ కార్యక్రమానికి మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు ప్రక్రియను నిబంధనల మేరకు నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహనతో పని చేసి ఓటరు జాబితా నాణ్యతను మెరుగుపరచడంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 'ప్రధానమంత్రి పోషణ్' పథకం శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలోని ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన వంట సహాయకులకు నిర్వహిస్తున్న శిక్షణలో పాల్గొని పరిశుభ్రతతో కూడిన, రుచికరమైన, నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాల్సిన అవసరాన్ని వివరించారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో చిన్న అంశాల విషయంలో కూడా నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. వంట కార్మికుల సమస్యలు, పాఠశాలల వారీగా ఉన్న అవసరాలు, సవాళ్లపై వివరాలు తెలుసుకొని సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల ప్రవేశాల పెంపు, విద్యా ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించి పాఠశాల అభివృద్ధిని సామూహిక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు.అనంతరం తాండూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అదనపు మరుగుదొడ్డి నిర్మాణ పనులను ప్రారంభించారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెసా చట్టం అమలులో లోపాలను అధిగమించి పటిష్టపరిచే విధివిధానాలు రూపొందించాలి

## సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ -ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు



**జననినాదం,ఉట్నూర్‌జూన్11:** రాష్ట్రంలో పెసా చట్టం అమలులో లోపాలను అధిగమించి పటిష్టపరిచే విధివిధానాలు రూపొందించడం కోసం కార్యశాల నిర్వహించడం జరిగిందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 5వ షెడ్యూలు ప్రాంతాలలోని 9 జిల్లాలలో అమలు అవుతున్న పెసా చట్టం పటిష్టం చెయ్యుటలో భాగంగా ఈ నెల 10, 11 తేదీలలో హైదరాబాద్ లో పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించడం జరుగుతుందని, గురువారం నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), పంచాయతీరాజ్- గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, టి గ్రిడ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నిఖిల హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యశాల లో ఇప్పటి వరకు పెసా చట్టం అమలులో ఉన్న లోపాలు, వాటిని పటిష్టపరిచే అంశాలపై చర్చించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో మహారాష్ట్ర తరహా పెసా చట్టంను అమలు చేసేందుకు అవసరమైన విధివిధానాలు రూపొందించడం కోసం కార్యశాల నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ నుండి ఈ కార్యశాలకు జైనూర్ ఎ టి డి ఓ టి. శ్రీనివాస్, జి.సి.సి. మేనేజర్ తారాచందు, బోథ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, నార్నూర్ మండల పంచాయతీ అధికారి, పర్స్వాడ పంచాయతీ కార్యదర్శి, జిల్లా పెసా సమన్వయకర్త, మొబిలైజర్స్ హాజరయ్యారని తెలిపారు.

# వర్షాకాల సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి

## : మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదేశాలు




**జననినాదం,కరీంనగర్ జూన్ 11:** వర్షాకాలంలో నగరంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో శానిటేషన్ వింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రధాన నాలాలు, మురుగు కాలువల పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో మోటార్ పంపులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడి-పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని, భారీ వర్షాల నేపథ్యంలో వార్డు స్థాయిలో అత్యవసర బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని మేయర్ పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# నిరుద్యోగుల డిమాండ్లపై గళమెత్తిన యువత

## ఖాళీ పోస్టుల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**జననినాదం, ఉట్నూర్ 11:** ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో నిరుద్యోగ విద్యార్థులు, యువత సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యపై చర్చించి పలు డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న సుమారు 19 వేల ఉపాధ్యాయ పోస్టులు, 20 వేల కానిస్టేబుల్ పోస్టులతో పాటు పంచాయతీరాజ్ శాఖలోని ఖాళీలు, వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల యువతకు ప్రత్యేక నోటిఫికేషన్లు జారీ చేసి స్థానికులకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు పూర్తయినా ఉద్యోగాల భర్తీ విషయంలో ఎన్నికల హామీలు అమలు కాలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని ఖాళీలను గుర్తించి రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కార్యాచరణ రూపొందించాలని, శాఖల వారీగా నియామకాల వివరాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి జాదవ్ సుమేష్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఎదురుచూపులకు ప్రభుత్వం ముగింపు పలకాలన్నారు. ఖాళీ పోస్టుల భర్తీపై స్పష్టత ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అత్రం పరమేశ్వర్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్, తరుణ్, బర్దావత్ నరేష్, సంధ్య, శ్రీలత, మీనాక్షి, కవిత, పెద్ద సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# పాఠశాల టాయిలెట్‌కు భూమిపూజ



**జననినాదం, తాండూర్ 11:** మండల ప్రజా పరిషత్ పాఠశాల తాండూరులో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన టాయిలెట్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య గురువారం భూమిపూజ చేసి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పాఠశాలల్లో పారిశుధ్య సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ముడిమడుగుల సురేష్, ఎంపీడీఓ పి. శ్రీనివాస్, ఎంపీఓ జి. అనిల్‌కుమార్, ఎంఈఓ శ్రీనివాస్, ఉపసర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు, ఉపాధి హామీ పథకం ఈసీ, టీఏ, ఎఫ్ఏ, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని యువకుడి మృతి

**జననినాదం, తాండూర్ 11:** మండలంలోని బోయపల్లి బోర్డు సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముస్కె రాజశేఖర్ అనే యువకుడు తన ట్రాక్టర్‌తో తాండూరు నుంచి మంచిర్యాల వైపు వెళ్తుండగా బోయపల్లి బోర్డు సమీపంలోకి రాగానే వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఒక లారీ ట్రాక్టర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజశేఖర్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాండూరు ఎస్సై ప్రసాదరావు తెలిపారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

## రూ.5 లక్షల డీఎంఎఫ్టీ నిధులతో బోర్‌వెల్ పనుల ప్రారంభం



**జననినాదం, తాండూర్ 11:** తాండూర్ మండలం మాదారం గ్రామపంచాయతీలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని సివిల్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం నూతన బోర్‌వెల్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ బోర్‌వెల్ ద్వారా గ్రామ ప్రజల నీటి కష్టాలు తీరనున్నాయని నాయకులు తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన డీఎంఎఫ్టీ నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో బోర్‌వెల్ ఏర్పాటు పనులు చేపట్టారు. బోర్‌వెల్ పనులను డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్‌రెడ్డి, సర్పంచ్ కుశనపల్లి లక్ష్మణ్, ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా ఈ బోర్‌వెల్ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బోర్‌వెల్ నుంచి వచ్చే నీటిని నేరుగా గ్రామంలోని ఫిల్టర్‌బెడ్‌కు అనుసంధానం చేసి ప్రజలకు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సూరం దామోదర్‌రెడ్డి, రాపల్లి సతీష్, కాపర్తి సుభాష్, కాంగ్రెస్ నాయకులు పుట్ట శ్రీనివాస్, మీనుగు కృష్ణ, పుల్లూరి శ్రీనివాస్, విజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 11:** ఇంటింటికి నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమృత్ 2.0 పథకంలో భాగంగా త్రాగునీటి సరఫరా సంబంధిత పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగుపరచడమే అమృత్ 2.0 పథకం ప్రధాన లక్ష్యమని, పనులలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్య శాఖ ఈఈ, డీఈఈ లతో మాట్లాడి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల అమలులో సమన్వయం పెంచి, అవసరమైన యంత్రాంగం, సిబ్బందిని సమకూర్చి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనులు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. అమృత్ 2.0 పనుల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్, ప్రజారోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవాలి

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద




**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 11:** అటవీ ప్రాంతాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని చెన్నూర్ అటవీ రేంజ్ పరిధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి, అటవీ డివిజన్ అధికారి, గ్రామాల సర్పంచ్ లు, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించడం కొరకు అటవీ ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పర్యాటకరంగ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంతంలోని మొసళ్ళ పార్క్, ఇతర ప్రాంతాలను పర్యాటకుల కొరకు తీర్చిదిద్దాలని, తద్వారా పర్యాటక ప్రాంతంలో ఉపాధి అవకాశాలు పెంపొందుతాయని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి మద్దతు ధరతో నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈసారి అధిక దిగుబడి వచ్చిందని, దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నిర్ణీత తేది కంటే ముందుగానే లారీలు, హమాలి సమస్యలను పరిష్కరించుకుంటూ వేగంగా కొనుగోలు చేయడం జరిగిందని, అకాల వర్షాల దృష్ట్యా రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇండ్లు, 2వ విడతలో 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇండ్లు నిర్మించుకునే స్తోమత లేని వారికి ఇండ్లు కట్టించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులకు రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, అర్హులకు పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ లో 5 పడకలతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసి ఇతర ప్రాంతాలకు కిడ్నీ వ్యాధిగ్రస్తులు వెళ్లకుండా స్థానికంగా సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో చేపట్టిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా 23 మంది వైద్యులతో పాటు సిబ్బందిని నియమించి వైద్య పరికరాలు, ఫర్నిచర్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. 10 పడకలతో ఐసీయూ ఏర్పాటు చేసి అత్యవసర సేవలు అందించడం జరుగుతుందని, త్వరలోనే ఆసుపత్రిని ప్రారంభించడం జరుగుతుందని, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేసి దాదాపు 2 వేల మంది విద్యార్థులకు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ వరకు బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 2 అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు వృత్తి విద్య నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని, జిల్లాలో కమ్యూనిటీ ప్రాంతాలు, అటవీ ప్రాంతాలలో మొక్కలు నాటాలని తెలిపారు. జిల్లాలో మైనింగ్ ప్రాంతాలు అధికంగా ఉన్నాయని, వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు, కాలుష్యాన్ని నియంత్రించేందుకు, ప్రకృతిని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. అడవి పై ఆధారపడి జీవిస్తున్న ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా జంగల్ సఫారీలు ఏర్పాటు చేయడం జరిగిందని, బటర్ఫ్లై పార్క్ ను మరింత అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మందమర్రి పట్టణంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో కొనసాగుతున్న జర్మన్ భాషా శిక్షణ తరగతులను ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్, అధికారులతో కలిసి సందర్శించి తరగతుల నిర్వహణ తీరును పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సాదా బైనామా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు




**జననినాదం,జన్నారం 11:** సాదా బైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపేట మండలాలలోని తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కరణలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ తదితర సేవల ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సేవలను వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీ నుంచి కార్యక్రమం నిర్వహించనున్న దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, సూపర్వైజర్లు, ఎ ఈ ఆర్ ఓ లు పనుల పురోగతిని పరిశీలించాలని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి దశ ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలి**

**మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, 11:**
జగిత్యాల జిల్లాలో చివరి దశలో ఉన్న వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా బీర్ పూర్ మండల కేంద్రం, నరసింహుల పల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూకొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓ, సివిల్ సప్లై అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి

## పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 11:** జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ లతో కలిసి సందర్శించి గ్రంథాలయ పరిధిలో చేపట్టిన మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, మెటీరియల్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. గ్రంథాలయంలో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు ఇతర సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి స్టేషన్ రోడ్ లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు పర్యవేక్షించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

## జిల్లా పాలనాధికారి కె.హరిత ఆదేశం



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 11:** 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎల్-1 జాబితాలోని గుడిసెలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా పాలనాధికారి కె.హరిత అధికారులను ఆదేశించారు. గురువారం మండల అధికారులతో దృశ్య సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుల సామాజిక-ఆర్థిక స్థితిగతులను పరిశీలించి అర్హుల జాబితా సిద్ధం చేయాలని, ఇందిరమ్మ కమిటీలు, మహిళా సంఘాల సహకారం తీసుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతలు, పాఠశాలల ప్రహరీ గోడలు, గ్రామ సచివాలయ భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని, ఇంటింటికీ నీటి కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ 11:** ముగ్దుంపూర్, బహదూర్ఖాన్ పేట్ లో సుడా నిధులతో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ముగ్దుంపూర్ మెయిన్ రోడ్డు ఆనుకొని 5 లక్షలతో డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బహదూర్ఖాన్ పేట్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు అవసరమైన చోట అభివృద్ధికి నిరంతరంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాబోయే రోజుల్లో ఇంకా అనేక అభివృద్ధి పనులు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమాలలో శ్రీగిరి రంగారావు,బహద్దూర్ఖాన్ పేట్ సర్పంచ్ గుర్రం తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, వార్డ్ మెంబర్ తప్పట్ల అంజయ్య, దుబ్బపల్లి సర్పంచ్ మోతే ప్రశాంత్ రెడ్డి, చామనపల్లి సర్పంచ్ బోగొండ అయిలయ్య, చర్లబుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేందర్, మొగ్దుంపూర్ గ్రామ వార్డ్ మెంబర్ మల్లారెడ్డి,సిరిగిరి రంగారావు, శ్రీనివాస్ రెడ్డి,రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293.**Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197,9490111460